## విజయవాడ నగర పోలీస్ కమీషనర్  కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.10 .10.2017.**

# పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నగర పోలీస్ శాఖ చేపట్టనున్న కార్యక్రమాలు

సమాజ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, సమాజ భద్రతలో వారు చూపించిన ధైర్యసాహసాలను మనస్ఫూర్తిగా మననం చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న "పోలీసు అమర వీరుల సంస్మరణా దినోత్సవం" జరుపుకోవడం జరుగుతోంది.

దేశ అంతర్గత భద్రత కోసం, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కోసం మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ది.15.10.17 నుండి ది.21.10.2017 వరకు (వారం రోజుల పాటు) వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఇందులో భాగంగా విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను గుర్తుచేస్తూ విజయవాడ నగర కమీషనరేట్ పరిధిలో అవగాహన ర్యాలీలు, అదే విధంగా పోలీసులు చేసిన త్యాగాలను మరియు పోలీస్ శాఖలో వివిధ విభాగాల పనితీరును వివరించేందుకు ప్రదర్శనలు, వివిధ ప్రదేశాల్లో, బస్సుల్లో అదే విధంగా రైళ్ళలో బ్యానర్లు మరియు పోస్టర్లను ప్రదర్శించడం, పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు పోలీస్ శాఖకు అనుబంధమైన వ్యాసరచన పోటీలు, కళాశాల మరియు పాఠశాల విద్యార్ధులకు వక్తృత్వ, వ్యాసరచన, పెయింటింగ్ మరియు కార్టున్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.

అలాగే  పోలీస్ శాఖ పనితీరు, శాంతి భద్రతల పరిరక్షణ మరియు సమాజంలో పోలీసు శాఖ పాత్ర అలాగే వివిధ రకాల ఆయుధాల పనితీరును "ఓపెన్ హౌస్" కార్యక్రమాల ద్వారా వివిధ పాఠశాల, కళాశాల విద్యార్ధులకు, యువతకు, ప్రజలకు ఆయా పోలీస్‌స్టేషన్‌లలో పోలీస్ అధికారులు అవగాహన కలిగించడం కలిగించడం, ప్రమాదాల భారినపడిన వ్యక్తులకు మరియు ప్రాణాంతక వ్యాధులకు గురైన వ్యక్తులకు రక్తం యొక్క ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేయడం మరియు నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న సినిమా ధియేటర్లలో మరియు స్థానిక కేబుల్ టెలివిజన్‌లలో పోలీస్ శాఖకు అనుబంధమైన వివిధ చిత్రాలను అలాగే పోలీస్ అమరవీరుల సంస్మరణపై స్లైడ్‌లను ప్రదర్శించడం మరియు విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులందరినీ ఒక చోట సమావేశపరచి ప్రభుత్వం నుండి వారికి అందాల్సిన ప్రయోజనాలు ఇతర సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది.

వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, పెయింటింగ్ కార్టున్, వక్తృత్వ తదితర కార్యక్రమాల వివరాలు:

- ➩ **ది.15.10.2017న ఓపెన్ హౌజ్ కార్యక్రమాలు.**
- ➩ **ది.16.10.2017 నుండి 18.10.17 వరకు పెయింటిగ్ పోటీలు.**
- ➩ **ది.16.10.2017 నుండి 17.10.17 వరకు పోలీస్‌కు అనుబంధమైన కార్టూన్ పోటీలు.**
- ➩ **ది.16.10.2017న పోలీసులకు వ్యాసరచన పోటీలు.**
- ➩ **ది.17.10.2017న "సోషల్ మీడియా యొక్క ఉపయోగం మరియు దుర్వినియోగం-పోలీసు పాత్ర" అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు.**
- ➩ **ది.15.10.2017 నుండి 21.10.17 వరకు విజయవాడ వివిధ సినిమాథియేటర్లలో విద్యార్ధులకు పోలీసులకు సంబంధించిన సినిమాల ప్రదర్శన.**
- ➩ **ది.19.10.2017 నుండి 21.10.17 వరకు విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులందరితో సమావేశాలు.**

ది.21.10.2017న విధి నిర్వహణలో అమరులైన పోలీసు సోదరులకు జోహార్లు అర్పిస్తూ స్మృతి పరేడ్ నిర్వహించడం జరుగుతుంది.

-- xx --